
ఆనంది ప్రాజెక్ట్ నమూనా

## అందుబాటు ధరలో..

# 'వసతి ఆనంది'



**ఆకట్టుకునే ఇల్లు..** ఆహ్లాదకర పరిసరాలు.. లగ్జరీ సదుపాయాలు.. చుట్టూ భద్రత.. పిల్లలకు పార్కులు.. పెద్దలకు ఉద్యానవనం.. మొత్తానికి జీవితాన్ని మధురంగా.. ప్రతిక్షణాన్ని ఆస్వాదించడానికి అవసరమయ్యే సమస్త సౌకర్యాల్ని 'వసతి ఆనంది'లో అందజేస్తామని వసతి హౌసింగ్ చైర్మన్, సీఈఓ పీపీ రవీంద్రకుమార్ తెలిపారు. బండ్లగూడలో ప్రాజెక్టును ఆవిష్కరించిన సందర్భంగా ఆయన 'సాక్షి రియల్టీ'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. సారాంశం రవీంద్రకుమార్ మాటల్లోనే...

మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓ ప్రాజెక్టును తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 'వసతి ఆనంది'కి రూపకల్పన చేశాం. భవిష్యత్తులో మరింత అభివృద్ధికి ఎంతో అవకాశమున్న బండ్లగూడ ఈ ప్రాజెక్టుకు వేదికైంది. అందుబాటు ధరలోనే ఆధునిక సదుపాయాలున్న గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు ఇది. మెహిదీపట్నం నుంచి లంగర్ హౌస్ ఫ్లైఓవర్ మీదుగా అప్పా జంక్షన్‌కు వెళ్లే దారిలో.. అరె మైసమ్మ గుడి సమీపంలో ఐదెకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాకపోకలకు ఈ ప్రాంతం ఎంతో అనుకూలం. అటు గచ్చిబౌలీకి కానీ ఇటు శంషాబాద్ విమానాశ్రయానికి కానీ మా ప్రాజెక్టు నుంచి సులువుగా రాకపోకలు సాగించొచ్చు. విద్యా, వైద్య సౌకర్యాలు కూతవేటు దూరంలో ఉన్నాయి.

### ₹6.5 లక్షలకే ఫ్లాట్!

వసతి ఆనంది ప్రాజెక్టులో 477 ఫ్లాట్లను ఏడు బ్లాకుల్లో అభివృద్ధి చేస్తున్నాం. ఇందుకోసం ₹72 కోట్లను వెచ్చిస్తున్నాం. స్టూడియో అపార్టుమెంట్ మొదలుకుని.. ట్రిపుల్ బెడ్‌రూమ్ వరకు ఫ్లాట్లు ఈ ప్రాజెక్టులో అందుబాటులో ఉన్నాయి. 262 చదరపు అడుగుల విస్తీర్ణంలో స్టూడియో అపార్టుమెంట్‌ను నిర్మిస్తున్నాం. ఈ ఫ్లాట్ ధరను ₹6.5 లక్షలుగా నిర్ణయించాం. ధర తక్కువని నాణ్యత, సదుపాయాల విషయంలో రాజీ పడలేదు. 510 చ.అ. ఫ్లాట్‌కి 13.5 లక్షలు పెట్టాల్సి ఉంటుంది. 862 చ.అ. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ధర ₹ 21.7 లక్షలు. అలాగే 933 చ.అ. సైజుగల ఫ్లాట్ ₹ 23.5 లక్షల్లో లభిస్తోంది. అలాగే డబుల్ బెడ్‌రూమ్+స్టడీరూమ్ ఫ్లాట్‌ను ₹25.6 లక్షలకే విక్రయిస్తున్నాం. ఇక 1,355 చదరపు అడుగుల ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ కోనాలంటే ₹33 లక్షలు వెచ్చించాలి. రిజిస్ట్రేషన్, స్టాంప్‌డ్యూటీ మినహా ఎలాంటి అదనపు వడ్డింపులు ఉండవు.

### ఆధునిక సౌకర్యాలు..

వసతి ఆనంది ప్రాజెక్టులో ఆధునిక సౌకర్యాలకు పెద్దపీట వేశాం. క్లబ్ హౌస్, జిమ్, స్విమ్మింగ్‌పూల్, సూపర్‌మార్కెట్, స్కూల్, ఆస్పత్రి, టెన్నిస్ కోర్టులు వంటివి ఏర్పాటు చేస్తాం. ఆకట్టుకునే ల్యాండ్‌స్కేపింగ్, థీమ్ గార్డెన్లతో చూడచక్కగా 'ఆనంది'ని అభివృద్ధి చేయబోతున్నాం. హరిత భవనాల నిబంధనలకు అనుగుణంగా.. గాలి, వెలుతురు ధారాళంగా ప్రసరించేలా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. 18 నెలల్లో ఈ ఫ్లాట్లను కొనుగోలుదారులకు అందజేస్తాం.

### థర్డ్‌పార్టీ పర్యవేక్షణ..

అతి తక్కువ ధరలోనే నాణ్యమైన ఫ్లాట్లను అందించాలన్నది మా లక్ష్యం. అందుకే సామగ్రి నుంచి నిర్మాణం వరకూ ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాం. నిర్మాణ పనుల పర్యవేక్షణను థర్డ్‌పార్టీ క్వాలిటీ విభాగానికి అప్పగించాం.

### అద్భుతమైన ఆదరణ..

ఆధునిక సదుపాయాలకు, నాణ్యతకు పెద్దపీట వేసి, రూపొందించే ఎలాంటి ప్రాజెక్టులకైనా ఆదరణ ఉంటుందన్న విషయం మా ప్రాజెక్టులో రుజువైంది. ప్రాజెక్టును ఆవిష్కరించిన రెండు వారాల్లోనే సుమారు 50 ఫ్లాట్లను విక్రయించడమే ఇందుకు నిదర్శనం. జనవరిలోగా మొత్తం ఫ్లాట్లను విక్రయిస్తాం.

### ప్రీ ఈఎంఐ సదుపాయం..

ఈ ప్రాజెక్టులో ఫ్లాట్లు కొనుగోలుచేసే వారికి ప్రీ ఈఎంఐ సౌకర్యం ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుద్వారా ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నాం. దీంతో కొనుగోలుదారుడు ఇంటిని స్వాధీనం చేసుకునే వరకు ఎలాంటి ఈఎంఐలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఫ్లాట్ బుకింగ్ కోసం కేవలం 15 శాతం సొమ్ము చెల్లిస్తే సరిపోతుంది.


ATTENTION BUILDERS
Land Available
in Vizag Near Sheela Nagar,
Beside BHPV Compound wall
400 to 1000 Sq.yds PLOTS
Suitable for Residential Apartments
9908523425
9394695469

